# శ్రీ రమణ జ్యోతి

మే 2018

ఈ సంచికలో ...

# Sri Ramana Jyothi

May 2018

IN THIS ISSUE ...

| | | | |
|---|---|---|---|
| 1. | **డా॥ కే.యస్. గారి 48వ ప్రవచనం** | డా॥ వి. రామదాస్ మూర్తి | **3** |
| 2. | **శ్రీ భగవాన్ పాద సన్నిధిలో** | జి. శ్రీహరిరావు | **9** |
| 3. | **శ్రీరమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు** | డా॥ వి. రామదాస్ మూర్తి | **12** |
| 4. | **హేమలేఖ వృత్తాంతం** | శ్రీవత్సన | **19** |
| 5. | **మహా వాక్యములు** | అత్యం రామ్ మోహన్ | **24** |
| 6. | **భగవాన్ యొక్క దైవిక లీలలు** | చావలి రమాబాల | **26** |
| 7. | **The Unity of Surrender and Self-Enquiry-Part 1** | Prof. K. Swaminathan | **30** |
| 8. | **Sri Bhagavan And The Mother's Temple** | Major A.W. Chadwick | **34** |
| 9. | **When You Help Others, You Are Only Helping Yourself** | Dr. K. Subrahmanian | **36** |
| 10. | **Free Will and Destiny** | V. Krithivasan | **40** |
| 11. | **The "I" Can Only Be Consciousness** | D. Samarender Reddy | **44** |
| 12. | **Do not touch those Seeds!** | T.R. Kanakammal | **46** |
| 13. | **Sri Ramanuja And The Divine Prasad** | | **48** |

**శ్రీ రమణజ్యోతి వ్యవస్థాపకులు : కీ॥శే॥ డా॥ కె. సుబ్రహ్మణియన్**
**(వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీరమణకేంద్రం)**

**Editorial Board:** Telugu: **Dr. V. Ramadas Murthy, Malladi Phanimala, Katravulapalli Subbalakshmi**
English: **V. Krithivasan, N.S. Ramamohan, Sneha Choudhury**

# మెలకువలోను సుఖ సంతోషాలు

ఆంగ్ల మూలం: డా॥ కే.యస్. గారి 48వ ప్రవచనం

తెలుగు అనువాదం: డా॥ వి. రామదాస్ మూర్తి

## సంతోషం ఎలా లభిస్తుంది

ఏ మినహాయింపు లేకుండ అందరూ ఆనందంగా వుండాలని కోరుకుంటారు. దాని కోసం ప్రయత్నాలు చేస్తారు కూడ. ఒక్కొక్క సారి సామాజిక సేవ సంతోషాన్ని ఇస్తుందనుకొంటారు. ఏమీ చేయనిదానికంటే అది మంచిదే, అనుమానం లేదు. కాని అలాంటి సేవ ఒక్కటే మనల్ని ఆనందంగా వుంచలేదు. కొంతకాలం గడచి పాతబడిపోయిన తరువాత ఏదో వెలితి ఏర్పడుతుంది. ముఖ్యంగా, ఇతరులు మన పనిని మెచ్చుకోవాలనుకుంటాము. దాని గురించి ప్రచారం జరగాలనుకుంటాం. అది ఫలించకపోతే మన సంతోషం నశిస్తుంది. ఎందుకంటే అప్పుడు మన అహం దెబ్బతింటుంది. కారణం, మన సామాజిక సేవలో ఉద్దేశ లోపం. నిజంగా అన్నదానం వంటివి పేదరికాన్ని తగ్గించడానికై చేయాలి గాని మన హోదానో, వ్యక్తిత్వాన్నో పెంచడం కోసం అయివుండకూడదు. మరొకటి, సామాజిక సేవ పేరిట మన విధి నిర్వహణలకు లోపం జరగనీయ రాదు.

మరికొందరు స్థలం మారితే, సుఖశాంతులు లభిస్తాయని భావిస్తారు. ఇది కూడ కొంతవరకే పని చేస్తుంది. హరిద్వార్,

ఋషీకేశ్ మొదలైన చోట్లకు బయలుదేరి వెళితే సుఖ ముంటుందా? ఇది కూడ ఎక్కువ కాలం పనిచేయదు. ఎందుకంటే, మనం ఎక్కడికి వెళ్ళినప్పటికి, ఇదే మనసును మనతో తీసుకెళతాం. స్థలం మార్పిడి, లేదా కుటుంబం నుండి దూరంగా వుండడమన్నవి వ్యక్తికి, కుటుంబ సభ్యులకు కూడ దుఃఖాన్ని కలిగిస్తాయేగాని మరేమీ మిగల్చవు.

కాలం గడిచే కొద్దీ, జీవన గమనంలో మార్పులు వస్తాయి. ఆయా దశల మార్పిడితో ఆనందాన్ని అనుభవించగలమని అను కుంటాం. కుదరదు. ఎందుకంటే, ప్రతి దశలోను కొత్త బాధ్యతలు తలెత్తడంతో సుఖం ఎండమావిగానే మిగులుతుంది. ఏ కొద్ది సుఖమో తాత్కాలికంగా లభించినప్పటికి, దానితో బాటు కొత్త భయాలు, అభద్రతలు చోటు చేసుకొనడంతో, పరిస్థితిలో నిజంగా మార్పులు కనిపించవు. వ్యక్తులు ఆనందంగా వుండకపోవడానికి కారణాలు మునులు, ఋషులు తెలుపుతుంటారు. లౌకిక పరమైన రక్షణ, ధనం, పిల్లలు, ఉద్యోగం, ఇవి మనిషికి సంపూర్ణ సుఖాన్ని ఇవ్వలేవు. సుఖ, దుఃఖాలు ఒక దానిని వెంబడించి ఒకటి వసస్తానే వుంటాయి. అలా గాకుండ, నిజమైన సుఖశాంతులు ఎలా లభిస్తాయి? ప్రత్యేకించి ఏ చర్యలూ సుఖాన్ని ఇవ్వలేవు. ఏమీ చేయకపోయినప్పటికి, ఆనందాన్ని ఇచ్చేది నిద్ర, స్వప్నాలు కూడ లేని నిద్ర. ఒకసారి నిద్రావస్థలోనికి చేరితే సుఖం కలుగుతుంది. కారణం, ఆ స్థితిలో మనకు శరీరాన్ని గురించిన ఆలోచనలు వుండవు. మన మనసుకు సంబంధించిన ఎఱుక

వుండదు. ప్రపంచ ధ్యాస వుండదు. అందుకే మేల్కొన్న తరువాత ఎంతో హాయిని అనుభవిస్తాం. సుఖంగా నిద్ర పోయామని అంటాం. పరిసర పరిస్థితులతో సంబంధం లేని ఆ స్థితిలో ఆనందం లభిస్తుంది.

జాగ్రతావస్థలో మనసు చురుకుగా పనిచేస్తూ వుంటుంది. మంచి నిద్రలో మనసు వుండదు. అయినప్పటికీ, మనలో ఎవరో పరిస్థితిని ఆనందంగా అనుభవిస్తున్నట్లు తెలుసుకుంటారు. ఈశ్వర సృష్టిలో ఇలా జరుగుతూ వుంటుంది. కాని దానిని పట్టించు కోము. అంతా మామూలుగా జరిగిపోతున్నట్లే భావిస్తాం.

## గాఢనిద్రలోని ప్రత్యేకతలు

పక్కమీదికి చేరేటప్పుడు, మనకు ఏ భయాలూ వుండవు. మరుసటి రోజు ప్రొద్దుటే లేస్తామని అనుకుంటాం. బయట చూసే వారికి గాఢ నిద్రలో వున్న వ్యక్తికి, మరణించిన వ్యక్తికి మధ్య తేడాలు ఏమైనా తెలుస్తాయా? ఒక తేడా ఏమిటంటే నిద్రలో వున్న వ్యక్తిలో శ్వాసక్రియ జరుగుతుంటుంది. ఒక రకంగా చెప్పా లంటే, గాఢ నిద్ర 'తాత్కాలిక' మరణం లాంటిదే. అప్పుడు బాహ్య స్పృహ వుండదు.

మరొక విషయం. వయసు పెరిగేకొద్ది వ్యక్తిలో పెనుమార్పులు వస్తుంటాయి. శిశువుగా వున్నప్పటికి, అరవై ఏళ్ళ వయసొచ్చే టప్పటికి, శరీరంలో ఎన్నో భేదాలు వస్తాయి. మానసికంగా కూడ ఎన్నో మార్పులు. కాని ప్రతి దశలోనూ తాను ఒకే ఒక వ్యక్తిగా

భావిస్తాడు. అలాగే అన్ని దశల్లోను, మనం ఒక వ్యక్తిగా నిద్రపోయి, మరొక వ్యక్తిగా మేలుకోము. ఇక మనిషి యొక్క మంచి, చెడు గుణాలు కూడ నిద్రపై ఏ ప్రభావమూ చూపవు. ఒకరు మెలకువగా వున్నప్పుడు క్రూరుడుగా, నియంతగా ఎలా విపరీతంగా ప్రవర్తిస్తున్నప్పటికి, పడుకున్నప్పుడు ఇతరులు చూస్తే, ఆ దుర్గుణాలున్నట్లు అనుకోరు. అందరూ నిద్ర సుఖాన్ని అనుభవిస్తారు. అంటే నిద్రలో ఏదో శక్తి సుఖాన్ని అనుభవింప జేస్తుంది. దానినే 'ఆత్మ' అంటాము, 'నేను' అంటాము. అదే నిరంతరంగా వుండేది, శాశ్వతంగా వుండేది, మేల్కొన్నప్పుడు, నిద్రిస్తున్నప్పుడు కూడ. ఏదో సూత్రప్రాయంగా, సిద్ధాంతపరంగా అందరము ఇది తెలుసుననుకోవచ్చు. కాని అదేమిటో ఖచ్చితంగా తెలుసుకోమని భగవాన్ అంటారు.

గాఢనిద్రలో మనం ఏ చర్యలనూ జరపం. అదే మేల్కొన్నప్పుడు రోజులో ఎన్నో పనులు చేస్తుంటాం. అయినప్పటికీ, ఏ కొద్ది సేపో సుఖంగా అనిపించినప్పటికీ, ఎక్కువ కాలం ఆ అనుభవం సాగదు. నిద్రలో ఏమీ చేయనప్పటికీ సుఖాన్ని పొందినప్పుడు, అదే మెలకువగా వుంటూ, ఏ పనీ చేయక ఊరకే వుండగలమా? లేదు. అసలు ఏమీ చేయకుండ వుంటే తోచదు, చిరాకు కలుగుతుంది. అసాధ్యమనిపిస్తుంది. గాఢ నిద్రలో మనసు అణుగుతుంది, సుఖాన్ని అనుభవిస్తాం. గాఢనిద్రలో గనుక మనసు కొద్దిగా చలిస్తే, నిద్ర చెదురుతుంది, కలలు వస్తాయి. అవి అధికమైనప్పుడు మనం ప్రొద్దున లేచి సరిగా నిద్రపోలేదని అంటాం.

మనసు ఆత్మలో పూర్తిగా లీనమైనప్పుడు బాగా నిద్రించామని చెబుతాం. గాఢ నిద్రలో మనం శరీరంతో మమేకం కాము. మేల్కొన్న వెంటనే భౌతిక శరీరంతో ఏకత్వం పొందుతాం. అప్పుడే ప్రపంచ స్పృహ కూడ వస్తుంది. ఇక ప్రపంచం, శరీరం కలిసి పనిచేయడం మొదలుపెడతాయి.

**జ్ఞానుల అనుభవం**

మనం మెలకువగా వున్నప్పుడు శరీరంతో సంబంధం లేకుండ వుండగలమా? ఏ చిటికిన వేలికి నొప్పి వచ్చినా, అది అక్కడితో ఆగదు. శరీరం మొత్తం మీద ప్రభావం చూపుతుంది. నొప్పి మీదే మొత్తం ధ్యాస వుంటుంది. ఇక మరేమీ ఆలోచించలేము. నొప్పి ఎలా పోగొట్టుకోవాలన్న దాని మీదనే కేంద్రీకరించి వుంటాం. నొప్పి మరీ తీవ్రమైనదైతే ఇక చెప్పాల్సిన పని లేదు. ఏ ఇతర వ్యాపకాలు, హాస్య ప్రసంగాలు, సినిమా, పుస్తకాలు చదవడం - దేని మీద దృష్టి పోదు. శరీరం, మనసు కలిసి పని చేస్తుంటాయి. ఇవన్నీ సాధారణ వ్యక్తుల అనుభవం. మరి జ్ఞానుల మాటేమిటి?

మహర్షికి అత్యంత బాధాకరమైన క్యాన్సర్ వ్యాధి సోకింది. కాని, అది తమకు కాదు, శరీరానికి వచ్చిన వ్యాధిగా భావించారు. భక్తుల బలవంతాల వల్ల సమ్మతించి ఎన్నో చికిత్సలకు అనుమతించారు. ఆ చికిత్సల వల్ల కలిగిన బాధలను కూడ తమకు కలుగుతున్నట్లు కాకుండ చలించక నెమ్మదిగా వున్నారు. గాఢ నిద్రలో శరీరం, మనసుతో సంబంధం లేనట్లు, జాగ్రతావస్థలో

కూడ వుండవచ్చని చెప్పారు. ఋజువు చేశారు కూడ. మునులు, ఋషులు కూడ అదే అన్నారు. అలా వుండడానికి అహం నాశనం కావాలన్నారు.

అంటే, అహంకార, మమకారాలు నశించినప్పుడు గాఢనిద్రలో లభించే మనశ్శాంతి, సుఖం, మేల్కొన్నప్పుడు, అన్ని పరిస్థితుల్లోను అనుభవించగలమని తెలుస్తోంది. కాని ఆ స్థితి మన ఒక్కరి ప్రయత్నం వల్ల మాత్రమే లభించదు. మన నిష్కపట ప్రయత్నానికి భగవంతుని కృప కూడ తోడు కావాలి.

* * *

**మనస్సు స్వరూపమును విమర్శించి తెలుసుకొను మార్గమేమి?**

**ఈ శరీరంలో "నేను" అని తోచేదే మనస్సు. నేను అనే తలపు దేహంలో ఎక్కడ మున్ముందుగా స్ఫురిస్తుందని విచారిస్తే హృదయంలో అని తెలుస్తుంది. అదే మనసు పుట్టు చోటు. "నేను నేను" అంటూ స్మరణ చేసినా అక్కడికే చేర్చుతుంది.**

**మనస్సుకు తోచే తలపులన్నింటిలో 'నేను' అనే తలపే మొదటిది. ఇది లేచిన తరువాతే ఇతరమైన తలపులు పుడుతుంటాయి. ఉత్తమ పురుష "నేను" తోచిన తరువాతే మధ్యమ, ప్రథమ పురుషలు "నీవు", "వాడు" మొదలైనవి తోస్తున్నాయి. ఉత్తమ పురుష లేకపోతే మధ్యమ, ప్రథమ పురుషలు ఉండవు.**

*మూలం: నేనెవడను? భగవాన్ శ్రీరమణమహర్షుల ద్రవిడ భాషా గ్రంథమునకు శ్రీ ప్రణవానందుల అనువాదము.*

# శ్రీ భగవాన్ పాద సన్నిధిలో (At the feet of Bhagavan)

ఆంగ్లమూలం: టి.కె. సుందరేశ అయ్యర్
(గత సంచిక తరువాయి) తెలుగు అనువాదం: జి. శ్రీహరిరావు

వేదాంతము బోధించు సర్వోత్కృష్టమయిన జ్ఞాన స్వరూపుడను నేనే. విశ్వాంతర్గత నిశ్శబ్దములో యిమిడి యున్న బ్రహ్మానంద మును నేనే. అవిభాజిత ఏక స్వరూపుడనూ నేనే.

“శూన్యములో ఉపవిష్టమగుటయే దృఢత్వము. అదియే జ్ఞానము. ముక్తి. శివసాయుజ్యము. కైవల్యము. ఆలోచనలే అపవిత్రములు. విభజన కారకములు. హానికరములు, మనస్సుకు అనేక సంకల్పములు. అనిశ్చిత దాని స్వభావము. అహంకారపూరితమయిన ‘ఆత్మ’కు నిజముగా ఉనికి లేదు. ‘అహం బ్రహ్మాస్మి’ అనునది అక్షర సత్యము. దీనిపైనే ధ్యానము చేయండి. జ్ఞానమూలమైన యోగమును సాధన చేయండి. భేదాల నన్నిటినీ అధిగమించండి. మనస్సనే రుగ్మత నుండి బయట పడండి. స్పర్శాభావము కలిగించగలిగిన ఆ నిశ్చల స్థితిని సాధించండి. బంధవిముక్తి సాధించండి. నేనే ఆ దివ్యాత్మను అన్న అనుభవము సాక్షాత్తూ పొందుటయే నిజమైన స్నానము. ఆత్మ సాక్షాత్కారమే వైకుంఠ వాసము.

అరుణాచలము వలె నిశ్చలముగా నుండి, ఆత్మావశిష్టుడై బ్రహ్మానందమనుభవించుచూ బ్రతుకుతున్న వ్యక్తియే జీవన్ముక్తుడు. దేహము యొక్క ఉనికిని పూర్తిగా త్యజించి, నిశ్చల

స్థితిలో, దివ్యకాంతివలె భాసిస్తూ ఘనీభవించిన ఆనంద స్వరూపుడై స్వతంత్రుడై చరించువాడు విదేహముక్తుడు. జ్ఞానము, స్పర్శ, భావము, ఆలోచన, ప్రార్థన, సంకల్పము, సంభాషణ - అన్నీ ఆత్మలో అణిగి పోవలయును. 'అహం బ్రహ్మాస్మి' అని అనుక్షణమూ ధ్యానిస్తూ వుంటే అది శాశ్వతమవుతుంది. ఆ తరువాత, యీ ధ్యానము కూడా దూరమై పోతుంది. ఆత్మయే మిగిలిపోతుంది.

దైవాన్ని తప్ప యిక యితర వస్తువులు ఏమి చూసిననూ, నీ, నా అనే భేద కారణమూ, భయకారణమూ అవుతుంది. మనస్సులో ముసురుకొనే ఆలోచనలే బంధాలకు మూలము. అసలా మనస్సే లేకపోతే నువ్వూ లేవు, యీ ప్రపంచమూ లేదు. మనస్సును జయిస్తే యిక జయించాలిసినదేమీ లేదు. ఆ పరమాత్ముడే, యీ జీవులుగానూ, యితర ప్రపంచముగానూ మనకు దర్శన మిస్తున్నాడు. సర్వకాలములందూ, సర్వావస్థలలోనూ ఆ పరమాత్మనే మనస్సులో నిలుపుకుంటే మనస్సనేదే మాయమౌ తుంది. ఆ స్థితిలో అంతా భగవన్మయమనీ, 'అహం బ్రహ్మాస్మి' అనీ ప్రస్ఫుటమవుతుంది. నీవు నీ సహజ స్థితిని చేరుకుంటావు.

"తత్వమసి" అను భావము మనో లయమునకు ఉత్కృష్ట మయిన మార్గము. 'నేను' తప్ప వేరొకటి లేదు, పంచకోశములూ, సత్వ, రజస్తమోగుణములూ, జాగ్రత్, స్వప్న, సుషుప్త్యావస్థలూ, వ్యష్ఠీ, సమిష్ఠీ - యివన్నీ నా కంటే భిన్నము కావు. దృశ్యమూ,

ద్రష్టా వేరు కావు. అంతయూ ఆత్మయే. 'నేనే నీవు' అను భావము నింపుకొని ప్రశాంత చిత్తులు కండి. 'నేను దేహమును' అను భావమును పారద్రోలి 'అహం బ్రహ్మాస్మి' అను భావమును అనుభవైక్యము చేసుకోవలయును.

చతుర్వేదముల సారమూ ఒక్కటే: 'తత్వమసి', 'అహం బ్రహ్మాస్మి'. దేవుడొక్కడే. ఈ సత్యమును బోధించు వారే సద్గురువు. ఈ ఉపదేశము పొందిన తరువాత పుస్తక పరిజ్ఞానము నంతయునూ విసర్జించి, 'అహం బ్రహ్మాస్మి' అన్న సత్యములో నిరంతరమూ జీవించుటయే సాధకుని కర్తవ్యము.

ఒక్క దివ్యత్వము మాత్రమే నీ అనుభవ సారము కావలెను. జ్ఞాన ప్రకాశకుడైన భాస్కరుడుదయించిన పిమ్మట అజ్ఞానాంధ కారమునకు తావుండదు. దైవమొక్కడే అని గ్రహించిన మనస్సును మేరు పర్వతము కూడ చలింప చేయజాలదు. 'సోహం' అని నిరంతరం సాధన చేయువారిని, 'శివోహం' అన్న అనుభవం శివునిగా మార్చివేయును. మన కర్తవ్యము కేవలం 'శివోహం' 'శివోహం', 'శివోహం' అని భజించుటయే!

*　　*　　*

**రూప మరూపము రూపా**
**రూపములని ముక్తి మూఁడు రూపము లనుదే?**
**ఈపగిరిఁదలఁచు నహమను**
**రూపము పొలియుటయె ముక్తి; రూఢిన్గనుమా**

*(మూలం: ఉన్నది నలుబది సద్విద్య)*

# రమణ మహర్షి యొక్క భక్తాగ్రేసరులు

# కావ్యకంఠ గణపతి ముని

విజయనగరం మండలంలో బొబ్బిలి దగ్గర కలువరాయిలో 'నవాబు అయ్యల సోమయాజులు' వంశంలో నవంబర్ 1878న జన్మించిన వాసిష్ఠ గణపతిముని పూర్తి పేరు 'సూర్య గణపతి శాస్త్రి'. దివ్యతేజస్సుతో జన్మించిన ఆ శిశువు కొద్ది సంవత్సరాల పాటు మాటలు కూడ రాక రోగబాధితుడిగా వున్నప్పటికి, త్వరలో కోలుకొని పెరిగి ''ఏకసంథాగ్రాహి'గా పేరు పొందాడు. చిన్నప్పుడే గణిత, జ్యోతిష, వ్యాకరణాలంకార శాస్త్రాలలో రాణించాడు. ప్రయాగ మొదలుకొని గోకర్ణంతో సహా, దేశంలో పలుచోట్ల తీవ్రమైన తపస్సు చేశారు. పాండిత్యం, ఆశు కవిత్వంలో దిట్ట అనిపించుకొన్నారు. 1900 సం॥లో నవద్వీపంలో విద్వత్ పరీక్షలో పాల్గొని, పోటీలో దిగ్విజయుడై 'కావ్యకంఠ' బిరుదును సంపాదించుకున్నారు. 1927 ఫిబ్రవరిలో హైదరాబాదులో ఆయనకు 'ముని' బిరుదుతో సత్కారం జరిగింది.

1902 సం॥లో గణపతి నవరాత్రుల సమయంలో తేజోలింగ క్షేత్రమైన అరుణాచలానికి వచ్చారు. తమ తపస్సు ఫలించలేదని అసంతృప్తితో వున్న గణపతిముని జనవరి 1907 అప్పటి వరకు బ్రాహ్మణస్వామిగా పేరు పొందిన యోగి (తరువాతి శ్రీరమణ మహర్షి)ని దర్శించి తమ నిరాశను తెలియజేశారు. ఆయన కొంత సేపు గణపతి వైపు తీక్షణంగా చూసి, మంత్రాన్ని జపించేటప్పుడు అది ఎక్కడి నుండి పుట్టుకు వస్తుందో ఆ మూలస్థానాన్ని గుర్తిస్తే

అందులో మనసు లీనమై పోతుంది, అదే తపస్సు అని విశదీకరించారు.

బ్రాహ్మణ స్వామి గొప్పదనాన్ని గుర్తించిన గణపతి ఆయనను ఆ తరువాత నుండి 'భగవాన్ శ్రీరమణ మహర్షి'గా సంబోధించాలని పేరు మార్చారు. అంతేగాకుండ, అప్పటికప్పుడు 'శ్రీరమణ పంచకం' అనే పేరుతో రచన చేసి, స్వామి దగ్గర వుంచి, దాని అర్థాన్ని తమిళంలో వివరించారు. ఆ శ్లోక రత్నమాలికను గురు దక్షిణగా మహర్షికి సమర్పించారు. 'సరే, నాయనా' అని స్వీకరించారు. అప్పటి నుండి గణపతి మునిని 'నాయన'గానే సంబోధించేవారు. అంతవరకు మౌనంగా వున్న బ్రాహ్మణ స్వామి మాట్లాడడం అందరికీ సంతోషాన్ని కలిగించింది.

కావ్యకంఠులకు కలిగిన ఒక అనుభవంలో ఒక దైవిక ప్రకాశం పై నుండి వచ్చి భగవాన్ నుదురును ఆరుసార్లు తాకినట్లు అనిపించింది. అప్పటి నుండి భగవాన్ స్కంద (సుబ్రహ్మణ్య) అవతారమని ఆయనకు నమ్మిక కలిగింది. దానిపై విపులంగా చెబుతూ స్కందుని అవతారాలలో భగవాన్ మూడవ వారన్నారు. అంతకు ముందు అవతారాలు కుమారిల భట్ట (మీమాంస వ్యాఖ్యాత), జ్ఞానసంబంధ (బాలకవి) అని పేర్కొన్నారు.

1908 సం॥లో గణపతిముని మద్రాసు సమీపంలోని ఒక గణేశాలయంలో 18 రోజుల తీవ్ర తపస్సు చేస్తున్నప్పుడు, ఆఖరు రోజున తపస్సులోనే కళ్ళు తెరచి ఆయన ప్రక్కన మహర్షి రూపం కూర్చోవడం, మిగతవి అన్నీ మాయం కావడం, ఆశ్చర్యాన్ని

కలిగించింది. ఆ రూపం కూడ మాయమైంది. మహర్షికి ఈ విషయాన్ని చెప్పినప్పుడు తమకూ ఒకప్పుడు అలా జరిగిందని, ధ్యానంలో వున్నప్పుడు శరీరంపైకి లేచి అన్నీ మాయమైపోగా నెమ్మదిగా శరీరం క్రిందికి దిగిందని మహర్షి చెప్పారు. మెలకువ వచ్చేసరికి విరూపాక్ష గుహలో వున్నామన్నారు. సిద్ధులు అలాగే శక్తిని చూపిస్తారని అన్నారు.

మరొక సందర్భంలో నాయన చూతగుహలో తపస్సు చేస్తున్నప్పుడు, ఆ తపో తీవ్రతకు కుండలినీశక్తి లేస్తే గణపతి ముని విపరీతమైన వేడి, తాపానికి గురి అయ్యారు. 'టప్' మని శబ్దం వచ్చింది. తాపానికి తట్టుకోలేక అల్లాడుతున్నప్పుడు, ఉపశమనానికి మహర్షిని అక్కడికి పిలుచుకువచ్చారు. గణపతి ముని ప్రక్కన కూర్చున్న మహర్షి నాయన తలను పరీక్షించి, శీర్ష కపాలములు భిన్నమగుట వల్ల, కపాలభేది సిద్ధిగా తెలుసుకున్నారు. తలనిమిరి, తగిన చిట్కాలను సూచించి, భయమేమీ లేదని చెప్పి వెళ్ళారు. తమకు కూడ అలాంటి అనుభవమే అయినట్లు చెప్పీ చెప్పకుండ మందహాసంతో ఒక భక్తునికి జవాబిచ్చారు.

**క్రోధాగ్ని**

నాయన యొక్క తపోశక్తి క్రోధాగ్నిని కలిగించేటంతటి తీవ్రమైనది. 1897 సం॥ ప్రాంతంలో ప్రయాగలో తపస్సు చేసిన తరువాత కొన్నాళ్ళకు నాసికకు వచ్చిన గణపతి అక్కడ తపస్సుకు యోగ్యమైన స్థలాన్ని వెదకుతూ లక్ష్మణాలయంలోనికి

ప్రవేశించారు. కోవెల పూజారి వెంటనే గణపతిని దొంగ అనుకొని, జుట్టు పట్టుకొని గ్రామాధికారి వద్దకు తీసుకుపోబోయాడు. త్రోవలో అంతకు ముందు నాయనను పండిత గోష్ఠిలో చూసిన ఒక వ్యక్తి పూజారిని మందలించి నాయనను విడిపించాడు. కాని పూజారి తప్పును ఒప్పుకొనలేదు. అంతటితో కృద్ధుడైన గణపతి నాసిక ధ్వంసం అయ్యేటట్లు శపించాడు. అక్కడి నుండి వెళ్ళి పోయిన తరువాత నాసిక విషజ్వరం, తుఫానులతో పూజారి కుటుంబంతో సహా ధ్వంసమైంది.

విరూపాక్ష గుహలో తాము సకుటుంబంగా వుండడానికి నాయన మహర్షి అనుమతిని 1917 సం॥లో కోరారు. గృహస్థులు అందులో వుండరాదన్న నియమం వుండేది. అప్పటికే 'అమ్మ', నాయనలు కఠిన బ్రహ్మచర్యంలో వున్న సంగతి తెలిసిన మహర్షి అంగీకరించారు. పళనిని పిలిచి ఆ గుహను బాగు చేయమన్నారు. పట్టించుకోని అతను మహర్షి చెప్పినప్పటికీ, తాళంచెవి కూడ ఇవ్వలేదు. తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించాల్సి వచ్చిన నాయన క్రోధంతో జ్వలిస్తూ కోపాగ్నిని విడుదల చేశారు. భగవాన్ కళ్ళు మూసుకొని వుండిపోయారు. కొంతసేపటికి శాంతించిన నాయన స్తుతి చేయడంతో పెద్ద వర్షం కురిసింది. దేవాలయం దగ్గరి రథంపై పిడుగు పడింది. మహర్షి విరూపాక్ష గుహకు దిగివచ్చి నాయనకు మండుతున్న రథాన్ని చూపించారు. క్రోధం విచక్షణను కప్పి వేస్తుంది, భూమికి ఆపద మనకూ ఆపదే కదా అంటూ, నాయన చేత క్రోధానికి వశం కానని ప్రమాణం చేయించుకున్నారు. అలా

శాంతింపజేసి నాయన చేత స్వయంగా పెరుగన్నం తినిపించారు.

నాయన ప్రఖ్యాత సంస్కృత కవి, విద్వాంసులు, తపోనిష్ఠులు. పలు సంస్కృత గ్రంథాలను రచించారు. వారి రచన శ్రీరమణ చత్వారింశత్ ఈనాటికీ, శ్రీరమణాశ్రమంలో భగవాన్ సన్నిధిలో సుప్రభాత సేవ సమయంలో పఠిస్తారు. పరమేశ్వరుని వేయి శ్లోకాలతో 'హరస్తుతిని' గావించారు. సాయంకాలం, అరుణా చలేశ్వర ఆలయంలో నంది ముందు చదివి రోజూ వినిపిస్తుండగా చివరి రోజున శేషాద్రిస్వామి, బ్రాహ్మణ స్వామి కూడ వచ్చి విని ఆనందించారు. గణపతిపరమైన 'శుక్లాంబరధరమ్' అన్న శ్లోకాలను విష్ణుపరంగా, బ్రాహ్మణస్వామిపరంగా కూడ వ్యాఖ్యానించిన ఘనుడు. దశ మహా విద్యల సారాన్ని సంగ్రహిస్తూ మూడు దినాలలో 475 సూత్రాలను రచించారు. 'హృదయ కుహర' శ్లోక వ్యాఖ్యాన గ్రంథాన్ని రమణోపదేశ వివరణగా 300 శ్లోకాలను పూర్తి చేసినవారు. అదే 'రమణగీత'గా ప్రసిద్ధి చెందింది.

కావ్యకంఠ మేధోసంపత్తిని గురించి భగవాన్ పలుసార్లు ప్రస్తావించారు. 'రమణగీత' గురించి మాట్లాడుతూ, తమ నుండి కొంత సమాధానాలు తెలుసుకున్న తరువాత, ఆ రచన వ్రాయడానికి ముందే తమ ఉపన్యాసాలలో కొన్ని శ్లోకాలను చదువుతూ అవి రమణగీతలో ఫలానా అధ్యాయంలోనివని చెప్ప గలిగేవారు. రమణగీత ముగించిన తరువాతి రోజుల్లో కూడ అప్పుడప్పుడు కొన్ని శ్లోకాలను చదువుతూ, అవి అందులో లేనప్పటికీ, అందులోనివని చెప్పేవారు. ఆ విషయం ప్రస్తావించిన

వారికి అవి 'మహా రమణగీత'లో ఉన్నాయని చెప్పేవారు. కాని ఆ రచనను చేయలేకపోయారు. 'అరుణాచల పంచరత్న' పై వ్యాఖ్యానాన్ని రచించాలన్న కావ్యకంఠ వాంఛ కూడ ఈడేరలేదు.

అలాగే అరుణాచలం వచ్చిన క్రొత్తల్లో శైవ సిద్ధాంతుల సభల సందర్భంలో కావ్యకంఠ అధ్యక్షోపన్యాసం చేయవలసి వచ్చింది. అప్పుడు శైవ సిద్ధాంతం గురించి అసలు తెలియని కావ్యకంఠ సభకు నాలుగైదు రోజుల ముందు భగవాన్‌ను సమీపించి ఆ సిద్ధాంతం గురించి తమకు తెలియదని, విశదీకరించమని కోరారు. భగవాన్ తమిళ రచన 'శివ జ్ఞాన బోధ' నుండి కొన్ని ప్రధాన భాగాలు ఎంపిక చేసి విశదంగా చెప్పారట. ఏకసంథాగ్రాహి కావ్యకంఠ ఆ సభలో తమిళంలో అనర్గళంగా ఉపన్యసించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఆ తరువాత తమ ప్రతిభ కాదని భగవాన్ కృపతో అలా మాట్లాడగలిగానని విన్నవించుకున్నారు.

గోకర్ణంలో తపస్సు చేస్తున్న రోజుల్లో భక్తుల కోరికపై 'ఉమా త్రిశతి'ని రచించారు. ఇతర ప్రసిద్ధ రచనలలో సద్దర్శనము, ఇంద్రాణీ సప్తశతి, ఋగ్వేద సంహిత, గీతమాల చెప్పుకోదగినవి. 'ఉమా సహస్రం' నాయన రచనల్లో ప్రముఖమైనది. అందులో అప్పటికి సుమారు 700 శ్లోకాలను పూర్తి చేస్తూ, ఒక నిర్ణీత తేదీన మొత్తం 1000 శ్లోకాలను అమ్మవారికి అరుణాచలేశ్వర ఆలయంలో వినిపిస్తానని ప్రకటించారు. మహర్షి కృతి సమర్పణ తేదీని వాయిదా వేసుకుంటారా అని సలహా ఇచ్చినప్పటికీ, అవసరం ఉండదనీ, పని ఆనాడే పూర్తి అవుతుందని అన్నారు.

ఆ రోజు అక్కడే మౌనంగా మహర్షి కళ్ళు మూసుకొని వుండగా అన్ని శ్లోకాలూ ప్రవాహంగా వచ్చాయి. ముగిసిన తరువాత మహర్షి కళ్ళు తెరిచి చెప్పినదంతా వ్రాసుకొన్నారా అని అడిగినప్పుడు భగవాన్ ప్రేరేపించినదంతా వ్రాసుకొనడం అయింది అన్నారు నాయన. భగవాన్ ప్రేరణతో రచించినవిగా గుర్తించిన నాయన శ్లోకాలను తాకకుండ మిగత శ్లోకాలను పలుమార్లు మార్చారు.

ఒకవైపు తపోదీక్ష, ఆధ్యాత్మిక సంస్కృత రచనలను సాగిస్తూనే, నాయన భారతదేశ స్వాతంత్ర్య సమరంలో తమ వంతుగా విద్యార్థులను, యువకులను భాషణల ద్వారా ప్రేరేపింపజేశారు. కపాల భేద సిద్ధితో బాటు అనేక సిద్ధులను సాధించారు. శ్రీరామకృష్ణులకు వివేకానందుని వలె, నాయన భగవాన్‌కు ప్రియతమ శిష్యుడై గురుకీర్తిని దశదిశల వ్యాపింపజేశారు. అలా జీవితాంతమూ ధ్యాన నిమగ్నుడై సంసారాన్ని అంటీ అంటనట్లు వుంటూ, సుఖ దుఃఖాలను, మానావమానాలను సమానంగా భావించి, భరించి మార్చి 23, 1936న కన్నుమూశారు. నాయన నిర్యాణ వార్త వినగానే భగవాన్, కన్నీటితో, గద్గద స్వరంతో, "పోయినాడా, అటువంటి వాడు మనకెక్కడ నుండి వస్తాడు" అన్నారు. ఏ శిష్యుడైన గురువు నుండి అంతకంటే ఏమి ఆశించ గలడు?

*సేకరణ: డా॥ వి. రామదాస్ మూర్తి*

*ఆధారాలు: శ్రీరమణ మహర్షితో ముఖాముఖి; నాయన - గణపతి ముని చరిత్ర (శ్రీరమణాశ్రమ ప్రచురణ); సూరినాగమ్మ గారి లేఖలు; శ్రీరమణజ్యోతి.*

# త్రిపుర రహస్య - హేమలేఖ వృత్తాంతం

మూలం: శ్రీ వి. కృత్తివాసన్ అనువాదం: శ్రీవత్సస

(గత సంచిక తరువాయి)

హేమలేఖతో జరిపిన సత్సాంగత్యం వల్ల రాకుమారుడు వైరాగ్యాన్ని అలవరచుకుని, తద్వారా దైవ కృప, ఆత్మ విచారం, అలా క్రమంగా నిర్వికల్ప సమాధి స్థితిని పొందుతాడు. అతని ఆధ్యాత్మిక పురోగమనానికి మరిన్ని సూచనలను హేమలేఖ ఇస్తుంది.

## ద్వైత భావం నశించాలి

తన భర్త అత్యుత్తమ శాంతిని అనుభవిస్తున్నాడని గ్రహించిన హేమలేఖ అతని సాధనను భంగపరచలేదు. హేమచూడుడు కొద్దిసేపటి తరువాత కళ్ళు తెరిచి హేమలేఖను చూశాడు. తాను అంతకు ముందున్న ప్రశాంత స్థితిని తిరిగి అనుభవించాలన్న ఆదుర్దాతో మళ్ళీ కళ్ళు మూసుకున్నాడు. అప్పుడు హేమలేఖ భర్త చేతులను పట్టుకుని మృదువుగా, ‘‘మీరు మళ్ళీ కళ్ళు మూసుకోవడం ద్వారా మరేదో లభిస్తుందని ఎందుకు అను కుంటున్నారు?’’ అని అడిగింది.

హేమలేఖ జవాబు కోసం ఒత్తిడి చేయడంతో హేమచూడుడు మద్యం మత్తులో వున్నట్లు, ఇష్టం లేకపోయినప్పటికి, ఆగుతూ ఆగుతూ, ఇలా జవాబిచ్చాడు: ‘‘దేవీ! నేను పరిశుద్ధము, నిర్మలము, అయన ఆనందాన్ని కనుగొన్నాను. ఈ లౌకిక వ్యాపారాలు, కార్యకలాపాలు, నాకు ఏ విధమైన తృప్తిని ఇవ్వడం

లేదు. అవి రసాన్ని పీల్చిపడేసిన పండులా ఏ మాత్రమూ రుచించడం లేదు. మనుషులు తమకు ఆత్మ చైతన్యం ప్రసాదించే ఆనందాన్ని గ్రహించలేకపోవడం ఎంతో విచారకరం. పశువులు ఎడతెగకుండ నెమరువేస్తున్నట్లు అల్ప సుఖాల వెంబడి పరుగెడు తున్నారు. నేను కూడ ఇంతకు ముందు ఇంద్రియ సుఖాలను కోరుతూ అలాగే ప్రవర్తించాను. వాటిలో పూర్తిగా మునిగి, అవే నిరంతర సుఖాన్ని ఇస్తాయన్న భ్రమలో పడ్డాను. ఇక చాలు, ఆఖరుకు దుఃఖాన్ని కలిగించే ఆ కార్యక్రమాలకు ముగింపు పలకాలి. హేమలేఖా! ఆత్మానందాన్ని అనుభవించే మార్గాన్ని నాకు తెలుపు. కాని ఆ స్థితిని చేరినప్పటికి, నీవు ఇతర వ్యాపారాలు, కలాపాలతో కూడ గడపడం నాకు ఒక విధమైన చింతను కలిగిస్తున్నది'' అన్నాడు. చిరునవ్వుతో హేమలేఖ, ''మీరు ఇంకా ద్వైత భావాలతో కలుషితం కాని ఆ ఉత్తమ స్థితిని చేరుకోలేదు. ఆ స్థాయిని చేరినవారు ద్వైత భావాన్ని అధిగమించి, ఎప్పుడూ గందరగోళం చెందరు. అలాంటి స్థితికి మీరింకా చాలా, చాలా దూరంలో వున్నారు! మీరు ఇప్పుడు అందుకున్న జ్ఞానం దాదాపు ఏమీ లేనట్లే. ఎందుకంటే, అది కళ్ళు మూసుకుని వుండాలన్న షరతులతో కూడినది.

హేమలేఖ మాటలు విన్న హేమచూడుడు ఆశ్చర్యపోయాడు. ఆవిడ ఇంకా చెబుతూ పోయింది. ''పరిపూర్ణత అన్నది ఏదైనా ఒక చర్య, లేదా ప్రయత్నం, లేదా ప్రయత్నలోపం మీద ఆధారపడి వుండేది కాదు. ఏదో ఒక మానసిక, లేదా శారీరక చర్య వల్ల

ప్రభావితం చేయబడేది పరిపూర్ణత ఎలా అవుతుంది? ఒక బియ్యపు గింజంతటి వెడల్పు మేరకు కనురెప్ప కదిలించబడడం అంతటి భేదానికి కారణం కాగలదా? అంతేగాకుండ, శరీరం లోపల మాత్రమే నెలకొని వున్నది పరిపూర్ణమైనది ఎలా అవుతుంది? ఒక అంగుళం మాత్రం పొడవున్న కనురెప్ప, సూక్ష్మ కోణం నుండి కూడ విస్తృతమైన ఈ అనంత గోళాల పరిభ్రమణాన్ని గమనింప జేయగల శక్తిని మూసివేయగలదన్న ఆలోచన పరిహాసాస్పదమైనది కదా!

## శాశ్వత ఆనందానికి భ్రమ అడ్డంకి

''శాశ్వతమైన ఆనంద ప్రాప్తిని అడ్డుకునేందుకు కారణమైన భ్రమ, ఇతర చిక్కుముడులను గమనించి మీరు జాగ్రత్తగా వుండాలి. ఈ అడ్డంకులే తప్పుడు ఆలోచనలను, అందులో ముఖ్యంగా ''శరీరం నేను'' అన్న తలపును రేకెత్తిస్తాయి. దాని కారణంగా ఎడతెగని జనన-మరణ చక్రం తెర మీదికి వస్తుంది. ఇక ఆత్మవేరు, బాహ్య ప్రపంచం వేరు అన్న భావన రెండవ అడ్డంకి. యథార్థమేమిటంటే శరీర భావన అనే అద్దం మీద బాహ్యంగా గోచరమయ్యేవి ప్రతిబింబిస్తాయి. జీవుల మధ్య పరస్పర భేదభావం, అలాగే విశ్వవ్యాప్త చైతన్యం నుండి వేరు, అన్న భావనలు మరిన్ని చిక్కుముడుల రూపంలో అనంతకాలం నుండి మొదలై అజ్ఞానం వల్ల మళ్ళీ మళ్ళీ ప్రత్యక్షమౌతుంటాయి. అలాంటి అనేక అడ్డంకులను విడిపించుకుని బైటపడితే తప్ప వ్యక్తి ముక్తుడైనట్లు భావించరాదు.

“మీరు కళ్ళు మూసుకున్న ఫలితంగా లభించే స్థితి ఏ మాత్రం పరిపక్వతను సూచించదు. ‘నేను కళ్ళు తెరిస్తే దానికి భంగం కలుగుతుంది’ లేదా ‘నాకు అది తెలుసు’ అనే మీ గాఢ నమ్మకం నిజానికి తెంచుకొనవలసిన మరొక ముడి... ఆ స్థితిలో వుండడం ఏదో సాధించినదిగా భావించలేము కూడ. అందుకే మీరు మరింత బలంగా వుండి ‘నేను చూస్తాను’, ‘నేను ఇది కాదు’, ‘ఇది అనాత్మ’ మొదలైన నాటుకుపోయిన ఆలోచనలు, భావనలను పూర్తిగా తొలగించుకోవాలి. మీ ఆలోచనలను ఎటు త్రిప్పినప్పటికి, మీకు అవిభక్త, శాశ్వత, ఆనందమయమైన ఆత్మయే గోచరం కావాలి. మొత్తం విశ్వం ఆత్మ నుండి మొదలై, ఆత్మలోనే అణుగుతుందని తెలుసుకోండి. అంతరంలో, బాహ్యంలోనూ ఆత్మే. మీ ఆత్మ ప్రసాదించే శాంతిలో స్థిరంగా వుండి బాహ్యంగా గోచరమయ్యే వాటిని పట్టించుకోకండి”.

## నశించిన భేద భావనలు

హేమలేఖ ప్రసంగం ముగిసేసరికి, హేమచూడినిలో ఏర్పడిన అనుమానాలు, అస్పష్టతలు అన్నీ తొలగిపోయాయి. లోపల, బయట అన్న భేద భావనలు పూర్తిగా నశించడంతో అతను పరిపూర్ణ ఆత్మలో స్థిరంగా నెలకొంటాడు. ఎప్పుడూ సమభావనతో వున్నందున, తనకు భార్య, గురువు, అయిన హేమలేఖతో సుఖజీవనం గడిపాడు. తన రాజ్యాన్ని సమర్థతతో పాలిస్తూ, జీవన్ముక్తునిగా (సజీవంగా ముక్తుడై) కాలం గడిపాడు.

హేమచూడునిలో మార్పును అతని తండ్రి తెలుసుకున్నాడు.

కొడుకులో వచ్చిన మార్పుతో అతను మరొక క్రొత్త వ్యక్తిగా కనిపించాడు. కష్ట సుఖాలను సమభావంతో అనుభవించాడు. శత్రువులను, మిత్రులను సమానంగా చూశాడు. లాభనష్టాలు అతనిలో తేడాను తేలేకపోయాయి. ఏదో నాటకంలో ఒక పాత్రధారుడిలా రాజ్యపాలనా విషయాలను నిర్వర్తించేవాడు. మద్యం మత్తులో వున్న లాంటి భావన కలుగజేసినప్పటికి, అతడు తన విధులను చక్కగా పాటించేవాడు. రాజు కూడ తన కుమారునివలె జ్ఞానాన్ని పొంది అదే స్థితికి చేరుకోవాలనుకున్నాడు. ఆఖరుకు అతను కూడ ఆత్మలో స్థిరంగా ఉనికి సాధించాడు. ఇతర మంత్రులు, రాజ్యంలోని అందరు ప్రజలు ఆఖరుకు పెంపుడు జంతువులు కూడ ఉన్నత స్థితిని అందుకోగలిగాయి. రాజ్యం మొత్తం సాధుజనులు, వేదాంతులతో నిండిపోయింది. ఋషులు ఆ రాజ్యాన్ని జ్ఞానభూమిగా పరిగణించసాగారు.

త్రిపుర రహస్యంలో పొందుపరచబడిన ఈ వృత్తాంతం హేమచూడుడు సత్సంగం, వైరాగ్యం, నమ్మకం, ప్రయత్నం, కృప, ఆత్మవిచారం, ఆత్మనిష్ఠ, అలాగ ఒక్కొక్క మెట్టు అధిరోహిస్తూ, జీవన్ముక్తుడయ్యాడని విశదంగా తెలుపుతుంది. *(సమాప్తం)*

**పాపమును గంగయును, సం**
**తాపము నిందుఁడును, దీనతను కల్పకమున్**
**బాపును; సాధుల దర్శన**
**మాపై మూఁడింటి నొకట నణఁపంగలుగున్**

*(మూలం: ఉన్నది నలుబది సద్విద్య)*

# మహా వాక్యములు

- అత్యం రామ్ మోహన్

**ఋగ్వేదం లోని మహావాక్యం ప్రజ్ఞానం బ్రహ్మ**
**యుజుర్వేదంలోని మహావాక్యం అహం బ్రహ్మాస్మి**
**సామవేదంలోని మహావాక్యం తత్త్వమసి**
**అథర్వణవేదంలోని మహావాక్యం అయమాత్మా బ్రహ్మ**

ప్రజ్ఞానం బ్రహ్మ. జ్ఞానమే బ్రహ్మ. నేను ఉన్నాను అని మనకు తెలుస్తూనే ఉంది. ఆ తెలియడమే జ్ఞానము. అదే బ్రహ్మ.

అహం బ్రహ్మాస్మి. అహంకారములేని అహమే బ్రహ్మ. వచ్చీ పోయే శరీరమే మనము అనుకోవడమే అహంకారము. అది కానిదే అహం. అదే బ్రహ్మ. మనలో చూచేవాడిని మనం చూస్తే అది బ్రహ్మను చూడడమే.

తత్త్వమసి. మనలో ఏ చూచేవాడున్నాడో ఆ బ్రహ్మ ఉంటేనే ఈ లోకం ఉన్నది. కాబట్టి చూచేవాడే లోకంగా చూడ బడుతున్నాడు.

అయమాత్మా బ్రహ్మ. ఆత్మ అంటే నేను. మనందరం నేను, నేను అంటాం కాని ఆ నేను ఎవరో తెలిసిన వారెంతమంది? వచ్చీపోయే శరీరమే మనం అనుకుంటే బ్రహ్మ మనలాగే అశాశ్వతు డౌతాడు. పరమాత్మ శాశ్వతుడు.

**నజాయతేమ్రియతే వా కదా చిన్నాయం భూత్వా భవితావాన భూయః**
**అజోనిత్యః శాశ్వతో2యం పురాణో నహన్యతే హన్యమానే శరీరే॥**

ఇది భగవద్గీతలో 2వ అధ్యాయంలో 20వ శ్లోకం. గీతా

సారంలో 6వది. ఈ ఆత్మ ఎప్పుడూ పుట్టుట లేదు చావడం లేదు. ఇది వరకు లేకుండి మరల క్రొత్తగా కలిగేవాడు కాదు. ఉండి మరల లేకుండ పోయేవాడూ కాదు. ఈతడు జనన మరణములు లేనివాడు; శాశ్వత పురాతనుడు, శరీరము చంప బడినప్పటికి ఈతడు చంపబడడం లేదు.

భగవాన్ శ్రీరమణ మహర్షికి 16వ ఏట మరణానుభవ మయ్యింది. చనిపోయేది ఈ శరీరమే కాని 'నేను' కాదని అనుభవ పూర్వకంగా తెలుసుకొని అరుణాచలంలో స్థిరపడి 54 సంవత్సరాలు ఈ విషయాన్నే లోకానికి బోధించారు. చాలా వరకు మౌనంలోనే దక్షిణామూర్తివలె బోధించారు. కావ్యకంఠ గణపతి మునీంద్రులు ఆయన కంటె వయస్సులో కొంత పెద్ద వారే అయి నప్పటికి, తమ యావత్తు శిష్యగణంతోను ఆయన శిష్యులయి నారు. శ్రీరమణ భగవాన్ వారిని నాయన అని పిలిచేవారు. శ్రీరమణ భగవాన్ భక్తులంతా తాము ఆయన శిష్యులని భావిస్తారే కాని, ఆయన దృష్టిలో ఎవరూ వారి శిష్యులు కారు.

**సర్వభూతస్థ మాత్మానం, సర్వభూతాని చాత్మని**

**ఈక్షతేయోగయుక్తాత్మా సర్వత్ర సమదర్శనః**

ఇది భగవద్గీతలో 6వ అధ్యాయంలో 29వ శ్లోకం. గీతాసారంలో 30వది. ఆత్మైక్యము పొందిన యోగి సమస్త జీవులందూ సమదృష్టి కలవాడై తనను సర్వజీవులలోను ఉన్నవానిగను, సర్వజీవులు తన లోనివి గను చూస్తున్నాడు. అంటే మన మెవరము? అనగా నేను ఎవరు? నేను ఆత్మే. అదే అయమాత్మా బ్రహ్మ.

# భగవాన్ రమణుల దైవిక లీలలు

- చావలి రమాబాల

## అడుగకనే అన్నియు అనుగ్రహించిన శ్రీ భగవాన్

ఒకసారి వేలచ్చేరి రంగస్వామి అయ్యర్ స్కందాశ్రమము నందు భగవానులతో ఉండగా, పక్క వూరి నుంచి ఇద్దరు భగవాన్ దర్శనమునకు వచ్చారు. వారు భగవానులను కొంచెము విబూది ఇమ్మని కోరారు. "చూడండి, విబూది అక్కడే ఉంది. మీరే తీసు కోవచ్చు" అని భగవాన్ వారితో అన్నారు. వారిలో ఒకరు, "స్వామి, దయచేసి మీ స్వహస్తములతో నాకు విబూదిని ప్రసాదించండి" అని అడుగగా, భగవాన్ కొంచెమైనను వారి ప్రార్థనకు కదలక, వారితో దయాపూరితమైన స్వరంతో, "మీకు నాకు మధ్య ఏమి భేదం లేదు. డబ్బానుండి విబూది తీసుకోండి," అని అన్నారు. ఆ వచ్చిన వ్యక్తులిద్దరు, నిరుత్సాహంతో విబూది తీసుకోకుండానే వెళ్ళిపోయారు.

రంగ అయ్యర్ వారి చేష్టకు, భగవాన్ వారి కోరికను మన్నించ కుండుటయు చూసి ఆశ్చర్యపడిరి. దానికి కారణము ఏదో ఉండే ఉంటుందని తలచి వాళ్ళని అనుసరించి భగవాన్ సమక్షంలో సరిగ్గా ఏమి జరిగిందో చెప్పమని అడిగారు. అప్పుడు ఆ భక్తుడు, "ఒకనాడు నేను కొండమీద నడుస్తుంటే భగవాన్ నన్ను పిలిచి, కొంచెం విబూది, ఇచ్చి దానిని నా ఒళ్ళంతా రాసుకోమని చెప్పారు. నేను అలా చేయగానే ఆ మరునాటి నుంచి నాకున్న కుష్టు వ్యాధి తగ్గి ఆ ఛాయలన్ని పోయినవి. ఈ వ్యక్తికి కూడా ఆ వ్యాధి

వున్నది. అందుకనే భగవాన్ అతనికి కూడా వ్యాధి నయం చేస్తారని, స్వామిని దర్శించుటకు తీసుకు వచ్చాను. కాని అది జరగలేదు'' అని అన్నాడు.

**సమాధి స్థితి**

ఒకప్పుడు, పాత హాలునందు మరమ్మత్తు జరుగుతుండగా, శ్రీ భగవాన్ ఆశ్రమమునకు ఎదురుగా ఉన్న రాతి మండపము నందు ఉండేవారు.

ఒక రోజు ఒక వడ్రంగి, తన పనిని చాలా తొందరగా ప్రారంభించి, మధ్యాహ్నము వరకు చేస్తూనే ఉండెను. తరువాత అలసిపోయినా, తన పనికి సంతృప్తి చెందిన వాడై ఒక చెట్టు నీడన కూర్చుండి, తాను తెచ్చుకున్న భోజనాన్ని తిన్నాడు. భోజనము చేసిన తరువాత అతడు చెట్టు నీడన విశ్రాంతిగా కూర్చున్నాడు. శ్రీ భగవాన్ అతనిని భక్తులకు చూపుతూ, ''చూడండి! అతను ఎంత హాయిగా, విశ్రాంతిగా ఉన్నాడో! అదే అసలైన సమాధి స్థితి! ఆ స్థితి యందే నేనెప్పుడు వుంటాను'' అని చెప్పారు.

ఒకప్పుడు రంగ అయ్యర్ ఆర్థిక పరిస్థితి ఎంతో దయనీయంగా ఉండేది. అతను బాగా అప్పులలో ఉండి, మంచి ఉద్యోగము దొరకకుండా ఉన్నాడు. అతడు ఉద్యోగ ప్రయత్నంలో మద్రాసు వెడుతూ, భగవానును దర్శించుటకు తిరువణ్ణామలై వచ్చారు.

అతను భగవాన్‌కు నమస్కరించి, ఏమీ చెప్పకుండానే శ్రీ భగవాన్, ''రంగా, మగవాళ్ళు ఎక్కడైనా, ఏమైనా చేయుటకు

వెళ్ళగలరు కనుక నువ్వు అలా ఎక్కడికైనా వెళ్ళి, ఏమైనా చేయగలవు. కానీ, నీ భార్యా, పిల్లలు అలా చేయలేరు. నీ ఉద్యోగ వేటలో వారు సౌఖ్యముగా ఉండుటకు కావలసిన ఏర్పాట్లు చేసి వచ్చితివా,'' అని అడిగారు. రంగ అయ్యరు, ''నేను వారికి కొంచెము డబ్బు ఇచ్చి వచ్చాను'' అని చెప్పితే భగవాన్ 'సరే' అన్నారు. కానీ, వారు సంతృప్తి చెందలేదు.

రంగ అయ్యర్ చెన్నైకి వెళ్ళిన కొద్ది రోజులకు వారి అన్నగారు ఆశ్రమమునకు వచ్చారు. భగవాన్ రంగ అయ్యర్ కుటుంబం గురించి అడిగి వారు చాలా కష్టపడుచున్నారని తెలుసుకున్నారు. తరువాత రంగ సరియైన ఉద్యోగము దొరకక, తానే తిరువణ్ణామలైకి వచ్చారు. అతనిని చూడగానే, భగవాన్, ''రంగా! నీ కుటుంబానికి అన్ని ఏర్పాట్లు చేసాను అని నువ్వు చెప్పావు. కానీ మీ అన్నగారి ద్వారా మేము నీ కుటుంబము కష్టపడుచున్నది'' అని విన్నాము అని చెప్పినను రంగ అయ్యర్ ఏమీ మాట్లాడ లేదు. కానీ అతను చాలా నిరుత్సాహముగా ఉన్నాడన్నది నిజము.

ఆ రాత్రి రంగ అయ్యరు నిద్ర లేక, తన దీనస్థితికి బాధపడు తున్నప్పుడు అకస్మాత్తుగా ''రంగా, నిద్రపోవుట లేదా?'' అన్న భగవాన్ మాటలు విన్నాడు. భగవాన్ అతని పక్కన కూర్చుని, ''నీ ఆర్థిక పరిస్థితిని గురించి బాధపడుతున్నావా? ఇది అంతా ఒక కలలాంటిది. ఒక్కొక్కసారి కలలో నీవు దెబ్బలు తిన్నట్లు అనిపించి, నొప్పిని అనుభవిస్తావు. కానీ నీవు నిద్ర లేచాక అది

కల అని, ఆ నొప్పిని తలచుకొని నవ్వుకొందువు. ఈ జీవితం కూడా కలలాంటిదే'' అని ఎంతో అనునయముగా చెప్పారు.

అలా చెప్పి, భగవాన్ లేచి వెళుతూ ''పదివేల రూపాయలు నీకు సరిపోవునా?'' అని అడిగారు. ఆ మాటలకు రంగ చాలా స్వాంతన పొంది, భగవాన్ దయకు ఎంతో కృతజ్ఞత తెలుపుకున్నాడు. కొన్ని రోజులకు అతనికి బస్సు డీలరుషిప్పు నందు సేల్స్ ఏజెంట్‌గా ఉద్యోగము దొరికింది. అతను అమ్మకములందు ప్రావిణ్యత చూపి కొన్ని బస్సులను అమ్మ గలిగెను. అందువల్ల అతను సంపాదించిన డబ్బును లెక్కపెట్టగా సరిగ్గా పదివేల రూపాయలు ఉన్నవి.

* * *


**గుంటూరు**

**భగవాన్ శ్రీరమణ మహర్షుల వారి సత్సంగం**

**స్థలం:**

**శ్రీ యాజ్ఞవల్క్య క్షేత్రం**

**పండరీపురం, 5వ లైను, గుంటూరు.**

**ప్రతి ఆదివారం ఉదయం గం॥ 9.00 నుండి 10.00 వరకు**

**ఫోన్: 9490153170, 8374220906**

# The Unity of Surrender and Self-Enquiry-Part 1

Prof. K. Swaminathan

One of Ramana Maharshi's most frequent comments was that there were only two reliable methods for attaining Self-Realization; one could either pursue Self-enquiry or one could surrender. An almost equally common statement was that *jnana* and *bhakthi* are ultimately the same. This second statement is usually interpreted to mean that whichever of the two paths one chooses to follow, the ultimate goal and the culminating experience will be the same. It is generally assumed that the two paths do not converge until the moment of Realisation is reached. However, if Ramana Maharshi's teachings are correctly interpreted, then it will be seen that the paths of surrender and Self-enquiry merge before Realisation, and that in the higher levels of practice, if one follows the path of surrender, then one's sadhana will be the same as that of someone who has chosen the path of Self-enquiry. This may seem very radical at first sight, but this is only because of the general misconceptions that many people have about Ramana's teachings on the true nature, meaning and practice of surrender. In order to eliminate these misconceptions, and to clarify Ramana's attitude and approach to surrender, it will be helpful to examine some of these commonly held ideas in the light of Ramana's statements on the subject, firstly to show how unfounded most of these ideas are, and secondly, by eliminating them, to illustrate the profundity of Ramana's real teachings.

The most convenient starting point for this enquiry is the relationship that exists between Ramana Maharshi, the Guru,

and the thousands of people who call themselves his devotees. There is a long tradition in this country of people accepting certain teachers as their gurus, and then proclaiming immediately that they have surrendered to them. In most cases, this surrender is only a statement of intent, or at best, there is a partial surrendering to this new authority figure in the hope of acquiring some material or spiritual reward. Ramana's opposition to this type of religious bribery was quite clear, and it is best summed up in the following statement: "Surrender to Him and abide by His will whether he appears or vanishes; await His pleasure. If you ask Him to do as you please, it is not surrender but command to Him. You cannot have Him obey you and yet think that you have surrendered. He knows what is best and when and how to do it. Leave everything to Him; His is the burden, you no longer have any cares. All your cares are His. Such is surrender. This is bhakthi." {Talks, p. 425). This statement, typical of many that he made is a categorical refutation of the idea that one can surrender to one's God or Guru, and yet demand that the God or Guru fulfils one's desires or solves one's problems. Despite this often repeated refutation, it is probably true to say that the majority of Ramana's devotees both believe that they have surrendered to Ramana, yet at the same time, would not hesitate to approach him with their personal and material problems, especially if the perceived need required an urgent solution. In Ramana's teachings on surrender, there is no room for stray desires, and no room for expectations of miracles, no matter how desperate the situation might appear to be. Ramana says:

"If you have surrendered, you must be able to abide by the will of God and not make a grievance out of what may not please you." (Talks, p. 115).

Under Ramana's strict interpretation of absolute surrender, the only appeals which might qualify for approval are those where the devotee approaches the God or Guru with the attitude " This is your problem and not mine; please attend to it in any way you see fit." This attitude bears the marks of partial surrender, for it fulfils the bare minimum requirements of Ramana's definition of true surrender. On this level of surrender, there is no longer any expectation of a particular solution, there is simply a willingness to accept whatever happens. It is interesting to note in this connection that although Ramana clearly stated that devotees who wanted their problems solved were not practising true surrender, he did admit that surrendering one's problems to God or to the Guru was a legitimate course of action for those who felt that they could not stick to His absolute teaching of complete surrender. He was once asked, " Is it proper that one prays to God when one is afflicted by worldly ills? " and his answer was "Undoubtedly." (Talks, p. 501). This admission that the Guru may be approached with personal problems should be seen as an extension of, and not a contradiction of his teachings on absolute and unconditional surrender. For those who are not ready for complete surrender, there is this intermediate practice of surrendering one's problems to the external "Higher Power." It is not a dilution of his notion that surrender must be complete and total to be effective, it is more an admission that for some devotees, such a massive step is impractical without some lesser intermediate stage.

